క్లుప్తంగా

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ డొక్కరి దానయ్య

మందస: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయమని ఎంపీపీ డొక్కరి దానయ్య అన్నారు. పిడిమందస పంచాయతీ మధ్య గ్రామంలో శుక్రవారం పంచాయతీరాజ్ నిధులతో డ్రైనేజీ, సీసీ రహదారి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో మారుమూల ప్రాంతాల్లో కూడా సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీ కొర్నాని ఆదినారాయణ, సర్పంచ్ సేనాపతి ఉమామహేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు గుంపు జగదీష్, కద్దాల దామోదరం, గేదెల జగన్మోహనరావు, సవర బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో బొడ్డపాడు విద్యార్థి ప్రతిభ



పతకం అందుకుంటున్న మద్దిల నితిన్

పలాస: మండలంలోని బొడ్డపాడుకు చెందిన విద్యార్థి మద్దిల నితిన్ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. అండమాన్‌లో జరిగిన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారం పతకం సాధించాడు. శుక్రవారం సౌత్ అండమాన్ జిల్లా కలెక్టరు వేదితరెడ్డి చేతుల మీదుగా పతకం అందుకున్నాడు. ఈ సందర్భంగా విద్యార్థిని బొడ్డపాడు సర్పంచ్ తామాడ మదన్, గ్రామస్తులు అభినందించారు.

ఓపీఎస్ అమలు చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

కవిటి: రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమకు ప్రభుత్వం పాతపెన్షన్(ఓపీఎస్) విధానాన్ని అమలుచేయాలని కోరుతూ శుక్రవారం కవిటిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏపీసీపీఎస్ఈఏ సంఘం ఆధ్వర్యంలో వైనాట్ ఓపీఎస్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కృష్ణారావు మృతికి సంతాపం

మందస: మందస పట్టణానికి చెందిన సీనియర్ పెన్షనర్ బొంపాడ కృష్ణారావు మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుంట కేశవరావు, వాయలపల్లి నారాయణరావు, అంపోలు త్రినాథరావు, కొర్ల వాసుదేవరావు, ఉప్పాడ రాజారావు, దువ్వ రామారావు, ఎం.బాబురావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. మందసలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పని చేశారని, రిటైర్డ్ అనంతరం కూడా విద్యార్థులపై ఉన్న అభిమానంతో పాఠాలు బోధించారని పేర్కొన్నారు.

సంఘటితంగా పోరాడాలి

పలాస: సి.పి.ఐ.ఎం.ఎల్ జనశక్తి నేతలు కూర రాజన్న, అమర్ అక్రమ అరెస్టులను ఖండించాలని సి.పి.ఐ.ఎం.ఎల్ న్యూడెమొక్రసీ శ్రీకాకుళం-పార్వతీపురం ఏరియా కమిటీ అధికార ప్రతినిధి తాండ్ర ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తక్షణమే వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజా స్వామిక శక్తులు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

అక్రమంగా కంకర తరలిస్తే చర్యలు

కోటబొమ్మాళి: స్థానిక పెద్దకొండ నుంచి అక్రమంగా కంకరను తరలించే వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని తహశీల్దార్ జామి ఈశ్వరమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంకర తరలింపుపై ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై వీఆర్‌ఓ, ఆర్‌ఐలకు ఆదేశాలిచ్చి నిఘా పెంచామని పేర్కొన్నారు. కంకర కోసం ముందుగా దరఖాస్తు చేసి అనుమతి పొందాలని సూచించారు.

నేడు యూరియా పంపిణీ

పలాస: బ్రాహ్మణతర్లాలోని పీఏసీఎస్ గొడౌన్ వద్ద శనివారం ఉదయం 9.30 గంటల నుంచి యూరియా పంపిణీ చేస్తామని పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు చెప్పారు. శుక్రవారం తన కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో యూరియా లభ్యం కాని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్ కార్డు తీసుకొస్తే బయోమెట్రిక్ పద్ధతి ద్వారా రైతుకు రెండు బస్తాల యూరియా చొప్పున పొందవచ్చని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

శ్రావణమాసంలో ప్రధానమైన వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఆలయాల్లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అష్టోత్తర శతనామావళి వివిధ రకాల పుష్పాలతో అర్చన చేశారు. ఇళ్లల్లో ముత్తయిదువులను పిలిచి వాయినాలు సమర్పించారు. పిండి వంటలు, పండ్లు, ఫలహారాలను అమ్మవారికి నివేదించారు.

– సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: శివ దుర్గా మరకత లింగేశ్వర ఆలయంలో సామూహిక పూజలు



వజ్రపుకొత్తూరుపూండిలో ప్రత్యేక అలంకరణలో శ్రావణీ లక్ష్మీ



ఇచ్ఛాపురం రూరల్: ఆశీర్వదిస్తున్న ముత్తయిదువులు



ఇచ్ఛాపురం: జగన్నాథస్వామి ఆలయంలో పూజలందుకున్న లక్ష్మీదేవి



వజ్రపుకొత్తూరు రూరల్: ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



కంచిలి: పూజలందుకుంటున్న కంచమ్మతల్లి అమ్మవారు



సోంపేట: పూజలందుకుంటున్న సోంపేట సోమపోలమాంబ దేవి



టెక్కలి రూరల్: ప్రత్యేక అలంకరణలో లక్ష్మీదేవి అమ్మవారు



కవిటి: ప్రగడపుట్టుగలో సామూహిక వరలక్ష్మీవ్రతాలు



టెక్కలి: జగద్ధాత్రిదేవి ఆలయంలో కుంకుమ పూజలు



మందస: అన్నపూర్ణమ్మతల్లి ఆలయంలో వరలక్ష్మి పూజలు

పార్టీ బలోపేతానికి కృషి



వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమితులైన పాలిన శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ/పలాస: వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమితులైన పాలిన శ్రీనివాస్‌ను మంత్రి సీదిరి అప్పలరాజు శుక్రవారం పలాసలోని క్యాంపు కార్యాలయంలో సత్కరించారు. ఈయన గతంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా, జిల్లా ప్రధాన కార్యదర్శి బడగల బాలచంద్రుడు, కార్యదర్శి దల్లి జానకిరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ తామాడ సరస్వతి, కురా గౌడ్, దున్న సత్యం, దేవర కొండ షణ్ముఖరావులకు కూడా మంత్రి సత్కరించారు.

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకంతో జిల్లా వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గంలో ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా ఎన్నుకోవడంతో మరింత బాధ్యత పెరిగిందని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తిప్పన నాగరాజురెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా కొత్త కార్యవర్గంలో చోటు దక్కడం పట్ల శుక్రవారం నాగరాజును ఎంపీపీ బోర పుష్ప సమక్షంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఇచ్ఛాపురంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ సమన్వయ కర్త పిట్ట ఆనంద్, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, పార్టీ కార్యదర్శి రాంపత్ని చిట్టిబాబు, వైసీపీ నాయకులు ఆశి కృష్ణారెడ్డి, రంగాల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కంచిలి: వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్‌గా కంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షురాలు మాస్టీల మంజు ఎంపికయ్యారు. బూరగాం గ్రామానికి చెందిన మంజుకు జిల్లా పార్టీ కార్యవర్గంలో చోటు కల్పించినందుకు పార్టీ పెద్దలకు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

మందస: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శిగా మందస మండలం పొత్తంగి గ్రామానికి చెందిన దల్లి జానకిరావురెడ్డి(కాశి) నియమితులయ్యారు. జానకిరావురెడ్డి, ఆయన భార్య సర్పంచ్‌గా పని చేశారు. కాశి కుమారుడు కిరణ్‌కుమార్‌రెడ్డి పొత్తంగి సర్పంచ్‌గా పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబరుగా కొంకడాపుట్టి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు గౌడు కురా నియమితులయ్యారు. ఈయన పార్టీ ఆవిర్భావం నుంచి మండల కన్వీనర్‌గా, సర్పంచ్, ఎంపీటీసీగా సేవలు అందిస్తున్నారు.



జిల్లా కార్యదర్శి బాలచంద్రుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ షణ్ముఖరావులను సత్కరిస్తున్న దృశ్యం



ఎగ్జిక్యూటీవ్ మెంబర్ తిప్పన నాగరాజురెడ్డిని సత్కరిస్తున్న ఎంపీపీ పుష్ప, నాయకులు

సీఎం, కేంద్రమంత్రిని కలిసిన ఎమ్మెల్సీ దువ్వాడ



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు కేంద్ర విద్యా, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం సాలూరులో కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. – టెక్కలి

గిరిజన గ్రామాల అభివృద్ధిపై దృష్టి

నందిగాం: గిరిజన గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శుక్రవారం గొల్లూరు పంచాయతీ సొంతినూరులో మండల పరిషత్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కురమాన బాలకృష్ణారావు, సైలాడ లావన్న, అంబోడి విష్ణు, జీరు లక్ష్మణరెడ్డి, రట్టి నాగరాజు, మడపాల సంజీవరావు, బొమ్మాళి గున్నయ్య, తమిరె దేవేంద్ర, లక్ష్మీనారాయణ, చలపతిరావు, జి.అప్పలస్వామి, పోలయ్య, టి.వెంకటరావు, జె.వెంకటరమణ, ఆర్.తమిటయ్య, తారకేశ్వరరావు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న తిలక్ తదితరులు

పారదర్శక ఓటర్ల జాబితే లక్ష్యం

కవిటి: రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు అన్ని సచివాలయాల పరిధిలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా సిద్ధం చేయాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డీఎల్‌పీఓ ఐ.వి.రమణ అన్నారు. శుక్రవారం కవిటి తహసీల్దార్ పి.శేఖర్‌తో కలిసి బీఎల్‌ఓలు, సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన వారి ఓట్లు తొలగింపు విధిగా జరగాలన్నారు. డబుల్ ఎంట్రీలు ఉంటే సరైన ఆధారాలతో సరిపోల్చి ఒకచోట తొలగించి ఒక చోట మాత్రమే సదరు వ్యక్తికి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈ ప్రక్రియను మొక్కుబడిగా కాకుండా చిత్తశుద్ధితో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డీటీ పడాల రామచంద్రరావు, మండల సర్వేయర్ మల్లికార్జున పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న డీఎల్‌పీఓ ఐ.వి.రమణ, కవిటి తహసీల్దార్ పి.శేఖర్

స్వామిత్వ సర్వే వేగవంతం చేయాలి..

ఇచ్ఛాపురం రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో సాధికారత సాధించేందుకు స్వామిత్వ (సర్వే ఆఫ్ విలేజెస్, మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్)ను వేగవంతం చేయాలని టెక్కలి డీఎల్‌పీఓ ఇప్పిలి వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఇంటిపన్ను వసూలు చేయాలని, పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో ఈఓపీఆర్‌డీ కె.రామారావు పాల్గొన్నారు.

నేడు బొడ్డేపల్లి విగ్రహావిష్కరణ

కాశీబుగ్గ: కాశీబుగ్గ కేటీ రోడ్డులో దివంగత ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాల్ విగ్రహావిష్కరణ శనివారం నిర్వహిస్తున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో విడుదలైంది. స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుల సమక్షంలో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గాయపడిన వ్యక్తి మృతి

కోటబొమ్మాళి: మండలంలోని కన్నేవలస పెట్రోల్ బంకు వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంతబొమ్మాళి మండలం ఉమిలాడకు చెందిన గుంట త్రినాథరావు(33) శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ షేక్ మహమ్మద్ అలీ తెలిపారు. మృతుని భార్య గుంట శాంతివేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

సంక్షిప్తంగా..

అనాథలకు ఆహార ప్యాకెట్లు



భోజనం అందిస్తున్న లయన్స్‌సభ్యులు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని అనాథలు, యాచకులు, నిరుపేదలకు స్థానిక లయన్స్ క్లబ్ ప్రతినిధులు శుక్రవారం ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షుడు రోణంకి హేమాచలం, కార్యదర్శి తమ్మినాన మాధవరావు, ట్రెజరర్ నెమలిపురి అప్పారావు, మద్ది కొండలరావు, బమ్మిడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

టెక్కలి : డిగ్రీ ప్రవేశాలు రెండో విడతలో భాగంగా టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 1లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

పలాస: మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ అన్నారు. అమలకుడియా పంచాయతీ వీరభద్రాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొర్ల శిరీష మురళీకృష్ణ, ఉంగ సాయికృష్ణ, సచివాలయం కన్వీనరు దువ్వాడ రవి, స్థానిక పెద్దలు బి.కుమార్, హరినాథ్ భీమారావు, కృష్ణారావు, జనార్దరావు పాల్గొన్నారు.

బస్ షెల్టర్ నిర్మాణానికి భూమిపూజ

సోంపేట: మామిడిపల్లి పంచాయతీ చిన్న మామిడిపల్లిలో గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టనున్న బస్ షెల్టర్‌కు శుక్రవారం సర్పంచ్ పాతిన శేషగిరి, ఎంపీటీసీ దున్న మాధవరావు గ్రామస్తులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దున్న దుర్యోధన, గొరకల లింగరాజు, గూడ తాతారావు, పాతిన మాధవరావు, సాహుకారి జానకిరావు, పాతిన నాని తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

నేటి నుంచి విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని కేటీ రోడ్డు విస్తరణలో కొత్త విద్యుత్ లైన్ పనుల నేపథ్యంలో ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నిత్యానగర్, ఆంధ్రాబ్యాంక్ రోడ్డు, గాంధీనగర్, న్యూకాలనీ, దుర్గామండప ప్రాంతం, పోలీసుస్టేషన్ ఏరియా, మంకినమ్మ రోడ్డు వీధి, ఫిష్ మార్కెట్, తిలక్‌నగర్, డిగ్రీ కళాశాల రోడ్డు, పూజారివీధి, గున్నేశ్వరనగర్, న్యూకాలనీ, హరిశంకర్, మూడు రోడ్లు కూడలిలో సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరుతున్నారు.

పలాసలో జోరువాన

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన వర్షం ఏకధాటిగా రాత్రి ఏడుగంటల వరకు పడుతునే ఉంది. దీంతో కేటీ రోడ్డు, పాత జాతీయ రహదారి, రైల్వేగేటు, తాళ్లబద్ర రోడ్డు, మొగిలిపాడు ప్రాంతాలు జలమయమయ్యాయి.

స్వగ్రామానికి మత్స్యకారులు

వజ్రపుకొత్తూరు: సౌదీ అరేబియాలో చిక్కుకున్న వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటకు చెందిన మత్స్యకారులు క్షేమంగా స్వగ్రామం చేరుకున్నారు. ఉపాధి కోసం వలస వెళ్లి అక్కడ అవస్థలు, ఇబ్బందులు ఎదుర్కొన్న ఏడుగురు మత్స్యకారులు తమను ఇండియా రప్పించాలంటూ ఇక్కడి నాయకులను కోరారు.

సౌదీలోని ఇండియా ఎంబసీ అధికారులు సహకరించడంతో వీరంతా క్షేమంగా స్వస్థలాలకు చేరుకున్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com